# సమాజ గీతం

రచన : శ్రీ ఆకొండి సత్యనారాయణమూర్తి.

ఆద్రోక అద్దె యిల్లు. పైన బాల్కనీలో ఒక రిటైరైన తాశీల్దారూ, ఒక రిటైరైన కలక్టరూ కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు లేదా గొప్పలు చెప్పుకుంటున్నారు.

అంతేకాని, యిద్దరూ తమ సర్వీసులో ఎంత మంది క్రింద ఉద్యోగుల్ని అణిచేసిందీ చెప్పుకోవడం లేదు.

బాల్కనీ లోంచి చూస్తే వీధి మొగనున్న కొళాయి కనబడుతుంది. నీళ్ళు పడుతున్నాయి శుభ్రంగా తోమిఉంచిన బిందెల్లోకి.

నాబిందె ముందంటే, నాది ముందని, నీళ్ళు పట్టుకోడానికొచ్చిన పదిపన్నెండేళ్ళ పిల్లల్ని ప్రక్కకి నెట్టేసి, వాళ్ళ బిందెలు వారగా లాగి పారేస్తున్నారు పెద్దవాళ్ళు. వాళ్ళతో యుద్ధం చెయ్యలేక కొళాయి నీళ్ళకంటే ఘోరంగా ఏడ్చేస్తూ ఎప్పటికైనా నీళ్ళు దొరక్కపోతాయా అనే ఆశా వాదంతో బిందెలు తిరగేసుకుని దూరంగా కూర్చున్నారు పిల్లలు.

నలుగురితో తిట్లు తినడానికి పడడానికి వెరిచి, మరికొందరు, బలవంతులైన మహిళలుకి చోటిస్తున్నారు ముందు మీరే పట్టుకోండని.

ఆగుంపులో యిద్దరాడవాళ్ళు మాత్రం పట్టు విడవకుండా తిట్టిన తిట్టు తిట్టుకోకుండా దెబ్బలాడుకుంటున్నారు.

సీతారామయ్యగారూ! చూశావటోయ్ వాళ్ళ వాగ్యుద్ధం, వెధవ నీళ్ళకోసంటండీ దెబ్బలాట? అన్నారు కలెక్టరుగారు.

చూడండి వెంకట్రామయ్ గారూ! వెధవ నీళ్ళకోసం అని చులాగ్గా అనేశారు, చాలా తప్పది, నీరే జగతికి ప్రాణాధారం, అంతెందుకు? అవసాన కాలంలో గొంతులో గుక్కెడు నీళ్ళుపోసే వాళ్ళు దగ్గరుంటారో లేదోనని నా మటుక్కి నాకు అప్పుడప్పుడు అనిపించి భయం వేస్తుంది, ఆస్తి పంచుకుని దూరంగా వెళ్ళి పోయిన నాకొడుకుని చూస్తే.

"నీ కొక్కడేనా కొడుకు?"

"అవును సార్ ఒక్కడే నండి"

"నాకు మాత్రం ఆ బాధ లేదులే ఇద్దరూ కూతుళ్ళే నాకు, అంతకీ కావలిస్తే నా మనవల్ని ఆశ పెట్టి ఆ టైమ్కి నీళ్ళు పడేలా చూసుకుంటాను నువ్వు బాధపడకు.

వాళ్ళిద్దరూ అలా మాట్లాడు కుంటూ ఉండగానే ఆడవాళ్ళ కొట్లాట శక్తి వంచన లేకుండా పుంజుకుంది. కలెక్టరు గారికి యిదంతా చిరాకు తెప్పించి యిక సహించ లేక ఫోన్ డయల్ చేసి పోలీస్ వాళ్ళని రప్పించేశారు న్యూసెన్సు కేసంటూ, తాశీల్దారుగారు మాత్రం సానుభూతి వ్యాకాలు పలికి ఊరుకున్నారు. పోలీసు లొచ్చే సమయానికి సోమాలమ్మ అనబడే శాల్తీ, రంగమ్మ అనే కలక్టరుగారి పనిమనిషి మీద విజయం సాధించింది.

రంగమ్మ క్రింద పడి పోవడం చేత తలకి దెబ్బలు తగిలాయి. కలక్టరు గారి పని రెండ్రోజులు కుంటుపడింది. కలక్టరుగారు, విజేతలకి బహుమతు లివ్వడం లాంటిపని తన సర్వీసులో ఎన్నోసార్లు నిర్వహించడం చేత ఆయన దృష్టిలో సోమాలమ్మ విజేతగా కనిపించింది. ఆకా

THERE IS JOY
WHERE THERE IS




JOTHI
Engineering Works
Industrial Estate
MADURAI - 625 007.

--ATHMAS

తణంగా ఆయన సోమాలమ్మకు ఎక్కువ జీతం ముట్టజెప్పి పనిలో పెట్టుకున్నారు.

రంగమ్మ దిగులుపడిపోయింది. తాశీల్దారు గారి పనిలో కుదురుకుంది తక్కువ జీతానికి.

కొన్నాళ్ళకి కలక్టరు గారింట్లో కలవరం పుట్టింది సోమాలమ్మ హఠాత్తుగా పనిమానేయడం చేత జీతం పెంచుతానన్నా పని చెయ్యదలచ లేదంటూ చెప్పేసింది. జీతం పెంచినా పని చెయ్యవా? ఏం? ఎందుచేత? అన్నారు కలక్టరు గారు.

మేకొట్టుకుంటాం, తిట్టుకుంటాం. మా పిల్లలు రొండ్రోజులు పనిలోకి రాలేదుగనుక దాని మానిపించేసినారు. బిడ్డా పాపల్తో పస్తున్నది అది ఏమై పోద్దోవని ఆలోసించొద్దండి బాబు? గబిల్మంటూ పోలీసుల్ని పిలిపించేసినారు. యిలాగైతే మేం వేటి బతగ్గలవండి? అంటూ అరిచి వెళ్ళి పోయింది కలక్టరుగారు ఆ మాటలకి మ్రాన్పడిపోయారు.

నీరే జగతికి ప్రాణాధారం. నీళ్ళు లేకపోతే భార్య ఊరుకోదు. స్నానాలకి, జపతపాలకి నీళ్ళుండొద్దూ. పనిమనిషి లేకుండా పోతే! తను తోడ వలిసి వస్తుంది. అమ్మో అనుకున్నారు, అనుకుంటూనే చెప్పులు తొడుక్కొని వాకింగ్ స్టిక్ సాయంతో బయల్దేరారు మరో పనిమనిషిని వెతికేందుకు.

---

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రం బాధ్యులు కాదు. —సంపాదకుడు.